# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ శుక్రవారం, 28 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 236 పేజీలు 08 వెల : 6/-


# డీలిమిటేషన్‌తో నష్టం

- వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- రాజకీయ ప్రయోజనం లేనందునే సీట్లు పెంచలేదు
- అవసరమైతే కేంద్రంపై పోరాడుతాం : సీఎం రేవంత్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజకీయ ప్రయోజనాలు లేకపోవడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో శాసనసభా నియోజకవర్గాల సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గురువారం శాసనసభలో డీలిమిటేషన్‌కు వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సీఎం మాట్లాడుతూ 'డీలిమిటేషన్‌లో జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. ప్రస్తుతం ఉన్న నియోజక వర్గాలనే కొనసాగించాలి. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గాలు 119 నుంచి 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను అధికం చేయాలి. మహిళలకు కేటయించాలి. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించడంలో విఫలమయ్యాయి. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతున్నదని' సీఎం చెప్పారు. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25ఏండ్ల వరకు నిలిపేశారు. అప్పట్లో గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని అందులో తీర్మానం చేశాం. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను మాజీ ప్రధాని వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. దీనిపై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి



పడిపోతుందని' సీఎం చెప్పారు. దీనికి వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉంది. ఇప్పటివరకు వాటిని పెంచలేదు. కేంద్రం వివక్ష చూపుతున్నది. జమ్మూకాశ్మీర్‌లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారన్నారు. సిక్కింలో 2018లో అప్పటి క్యాబినెట్ తీర్మానం చేస్తే, ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్ల పెంపును కేంద్రం పట్టించుకోలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి.

మిగతా 7లో..

## 2వేల వీసా దరఖాస్తులు రద్దు




మోసాల కారణంగా భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయం 2 వేలకు పైగా వీసా దరఖాస్తులను రద్దు చేసింది. అపాయింట్ మెంట్ ల విషయంలో అక్రమాలు, ప్రధానంగా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆ దరఖాస్తులను సస్పెండ్ చేసినట్లు బుధవారంనాడు తెలిపారు.ఏజెంట్లు, దళారీలు చేసిన సుమారు 2 వేల వీసా అపాయింట్ మెంట్ లను భారతదేశంలోని అమెరికా కాన్సలేట్ ల అధికారులు రద్దుచేశారని యుఎస్ పేర్కొంది. అమెరికా విధానాలను, నిబంధనలను ఉల్లంఘించే ఏజెంట్లు, మధ్యవర్తుల విషయంలోనిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని అమెరికా రాయబార కార్యాలయం ఒక పోస్ట్ లో తెలిపింది. అమెరికా కాన్సలేట్ లు తీసుకున్న నిర్ణయాలు తక్షణం అమలులోకి వస్తాయని, ఆ అపాయింట్ మెంట్ లను రద్దు చేస్తున్నామని రాయబారకార్యాలయం తెలిపింది.వ్యాపారం, టూరిజానికి సంబంధించిన బి1, బి2 వీసాలకు సంబంధించిన దరఖాస్తులు ఈ మధ్య కాలంలో చాలా వరకూ పెండింగ్ లో ఉన్నాయి. 2022-2023 నుంచీ వాణిజ్య పరమైన, టూరిజానికి సంబంధించిన వీసాల కోసం నిరీక్షించే గడువు 800 నుంచి 1000 రోజులు అంటే దాదాపు మూడేళ్ల వరకూ ఉంటోంది.వీసాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యంపై 2022లోనే

మిగతా 7లో..

## అవయవదానానికి నేను రెడీ

- ప్రజాప్రతినిధులు అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తేవాలి
- సభ్యులు ముందుకొస్తే అసెంబ్లీలో తానే మొదటి సంతకం చేస్తా : బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్
- తానూ చేస్తానని ప్రకటించిన కాంగ్రెస్ సభ్యులు ఆదినారాయణ
- అవయవదాన మార్పిడి బిల్లును ప్రవేశపెట్టిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా
- పలు కీలక సూచనలు చేసిన హరీశ్‌రావు
- ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన శాసనసభ

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



తాను అవయవ దానానికి సిద్ధమని బీఆర్ఎస్ సభ్యులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) ప్రకటించారు. సభ్యులందరూ ముందుకొచ్చి అసెంబ్లీలో కార్యక్రమం పెడితే తానే మొదటి సంతకం చేస్తానని నొక్కి చెప్పారు. అవయవదానం తానూ చేస్తానని కాంగ్రెస్ సభ్యులు ఆదినారాయణ ప్రకటించారు. అవయవదాన మార్పిడి బిల్లును గురు వారం శాసనసభలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ప్రవేశపెట్టారు. ఆ బిల్లు అన్ని పార్టీల సభ్యులు మద్దతు ప్రకటించారు. దీంతో ఆ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. బిల్లుపై మొదట బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు మాట్లాడుతూ అవయవదానంపై పెట్టిన ఈ బిల్లు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. స్వాప్ ద్వారా పరస్పరం అవయవాదనం చేసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయాన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారనీ, ఈ బిల్లు ద్వార డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2013 వరకు కేవలం 189 అవయవ మార్పిళ్లు జరిగితే..జీవన్‌దాన్ ద్వారా తమ పదేండ్ల ప్రభుత్వ హయాంలో 5245 అవయవ దానాలు జరిగాయని సంవత్సరాల వారీగా గణాంకా లను వివరించారు. అవయవ దానాల్లో తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులను పొందిందనీ, దేశంలోనే తొలి స్థానంలో ఉందని కొనియాడారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాస్పత్రుల్లోనే 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయనీ, 20 లక్షలకుపైగా అయ్యేదన్నా ఖర్చు లేకుండా 577 మందికి ఆరోగ్యశ్రీకింద ఉచితంగా అవయవదాన మార్పిడి విజయవంతం చేశామని తెలిపారు. అవయవదానం చేసిన డెడ్ బాడీకి ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు, వారి పిల్లలకు గురుకుల పాఠశాలలో సీటు ఇవ్వాలనీ, ఉచితంగా

మిగతా 7లో..

## ప్రతీకార రాజకీయాలు తగదు



- మాపై కక్షతో రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న ప్రభుత్వం
- సిఎం రేవంత్ స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుకు వెళ్లారా? తెలంగాణ ఉద్యమంలో నేను జైలుకు వెళ్లా
- జూబ్లీహిల్స్ ప్యాలెస్‌పైకి ప్రైవేట్ వ్యక్తి డ్రోన్ పంపిస్తే మీరు ఊరుకుంటారా?
- రుణమాఫీపై రుజువుకు సిద్ధమా?
- సిఎంకు కెటిఆర్ సవాల్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రతీకార రాజకీయాలతో రాష్ట్ర ప్రతిష్టతను ప్రభుత్వం దెబ్బతీస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.టి.రామారావు ఆరోపించారు. మీరు ఎన్నితిట్లు తిట్టినా మాకు ఏమికాదు, మీ తిట్లు మాకు అశీర్వాదాలు, మీరు ఎంత మాట్లాడితే మాకు అంత మంచిది అని అన్నారు. ఆయన స్వాతంత్ర ఉద్యమం చేసి జైలుకు పోయిండా, మేము పోలేదా, తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జైలుకు మేము కూడా పోయామని కెటిఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలేస్ మీదికి ప్రైవేటు వ్యక్తి డ్రోన్ పంపిస్తే మీరు ఊరుకుంటారా? అక్కడ మీ బిడ్డనో, భా ర్యనో ఫోటో తీస్తే ఊరుకుంటారా.. ఎవరింట్ల పడితే వారిట్ల పడతా జోరపడుతా, నా ఇష్టం ఉన్నట్లు జేస్తా అం టే ఊరుకుంటారా? అరాచకం చేస్తా అంటే ఊరుకుంటారా ? ఇది పద్దతేనా అని కెటిఆర్ నిలదీశారు. మీకాడికి వచ్చేవరకు కుటుంబాలు, మీకే భార్యా పిల్లలు, వేరేవాళ్ళకు లేరా భార్యాపిల్లలు, ఆనాడు మీరు ఇష్టం ఉన్నట్లు మాట్లాడినప్పుడు, లేని రంకులు అంటగట్టినప్పుడు, ఇష్టమున్న సంబంధాలు మాట్లాడినప్పుడు లేవా నీతులు చివరకు మా ఇంట్లో మైనర్ పిల్లలను ఉద్దేశించి బూతులు మాట్లాడింది మీరు కాదా, మీరేదో సానుభూతి కోసం మాట్లాడితే సరిపోతదా అని అన్నారు.

### కోర్టులు రిమాండ్‌కు పంపిస్తాయి

జైలుకు ఎవరు పంపుతారు? ప్రభుత్వాలు కాదు, కోర్టు లు పంపుతాయి, కోర్టులో మీ లాయర్లు అడిగారు రిమాండ్‌కు పంపించవద్దని, కానీ కోర్టు మీరు రిమాండ్‌కు పోవాలని కోర్టు చెప్పింది. రిమాండ్‌కు పంపేది మీరు కాదు, మేము కాదు, కోర్టులు అనేది గుర్తించాలని ముఖ్యమంత్రికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుంఖరిస్తున్నారు, నేను అనుకుంటే అక్కడ ఎవ్వరూ మిగలరు అని మీరు ఏమి అనుకున్నా

మిగతా 7లో..

## మీవన్నీ కోతలే



- బడ్జెట్‌లో కేటాయింపులు ఘనం.. ఖర్చులు స్వల్పం
- భట్టి వాస్తవాలు చెబితే సిఎం బురిడీ కొట్టిస్తున్నారు
- అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

బిఆర్ఎస్ హయాంలో అప్పు ఏటా 42 వేల కోట్లు మాత్రమే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏ డాదిలో చేసిన అప్పు 1 లక్షా 48 వేల కోట్లు అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు వెల్లడించారు. అసెంబ్లీలో గురువా రం రాత్రి ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడారు. రైతు భరోసాకు 15 వేల కోట్లు పెట్టారని, కేవలం 4500 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. అంటే 11వేల కోట్లు రైతు భరోసాలో కోత పెట్టారని ఆరోపించారు. రుణమాఫీకి బడ్జెట్‌లో 31 వేల కోట్లు ఇస్తామని చెప్పి, 20 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రుణమాఫీలో కూ డా ప్రభుత్వం రూ.11 వేల కోత పెట్టిందని పేర్కొన్నారు. ఫసల్ భీమాకు 1300 కోట్లు పెట్టామని బడ్జెట్‌లో చెప్పారని, కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదని అన్నారు. రైతులకే గత బడ్జెటట్‌లో 23 వేల కోట్లు కోతపెట్టి, రైతుల ఉసురు పోసుకున్నారని మండపడ్డారు. ఐదేండ్లలో లక్ష కోట్లకు కోత పెడతారని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున 4 లక్షల 50 వేల ఇండ్లు కడుతామని గత బడ్జెట్‌లో చెప్పారని, 22500 కోట్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. దీన్ని బట్టి చూస్తే ఎస్సి, ఎస్‌టి, బిసిలకు 22,500 కోట్లు నష్టం చేశారని వ్యాఖ్యానించారు. మైనారిటీలకు 3000 కోట్ల బడ్జెట్ పెట్టారని, ఇచ్చింది 1100 కోట్లు మాత్రమే అని, 1900 కోట్లు కోత పెట్టారని అన్నారు. ఎస్సి,ఎస్‌టి సబ్ ప్లాన్‌లో కూడా 60 శాతానికి మించి ఖర్చు పెట్టలేదని పేర్కొన్నారు. వానకాలం ఇవ్వాల్సిన రైతుబంధు

మిగతా 7లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-03-2025


## చిన్న గూడూరు ఎస్సైగా ప్రవీణ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్న గూడూరు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రవీణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సాదిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ ఝాన్సి చిన్న గూడూరు పోలీసు స్టేషన్ నుంచి బదిలీపై వెళ్ళారు.

## లెదర్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన సింగరేణి ఎస్టేట్ అధికారిని



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ స్థలంలోకి సోలార్ పవర్ కాంట్రాక్టర్ హద్దులు దాటి వచ్చి, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నారని దళిత సంఘాల నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సింగరేణి ఏరియా ఎస్టేట్ అధికారిని నవనీత గురువారం లెదర్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, సోలార్ పవర్ కాంట్రాక్టర్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ స్థలంలోకి హద్దులు దాటి వచ్చి, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయబోగా, అక్రమణపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు. స్థల పరిశీల చేసి, న్యాయం చేయాలని ఏరియా జిఎం కు వినతి పత్రం ఇవ్వగా, నేడు స్థల పరిశీలనకు ఏరియా ఎస్టేట్ అధికారిని నవనీత వచ్చి, స్థలాన్ని పరిశీలించిందని, ఈ విషయంపై సింగరేణి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పట్టణ ఇంచార్జ్ కొలుగూరి విజయ్ కుమార్, సదా స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు సంగి సంతోష్, అంబేద్కర్ సేన సంఘం నాయకులు తుంగపిండి రాజేష్, తుంగపిండి రాము, శ్రీనివాస్, మాదిగ హక్కుల దండోరా నాయకులు సుద్దాల జనార్దన్, బచ్చలి భీమయ్య, కొలుగూరి పృథ్వీరాజ్ లు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ వేడుకలు నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని మారుతి నగర్ లో కల అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా,కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ బండి సదానందం యాదవ్ తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో సీతారామ కళ్యాణ లగ్నపత్రికను పూజలో కూర్చునే దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారాముల కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు లకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అభివృద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే వివేక్ ముందుకు సాగుతున్నారని, అతనిపై ఎవరైనా విమర్శలు చేస్తే సహించదిలేదన్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారన్నారు.ఆలయంలో నిర్వహించు శ్రీరామనవమి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని జయ ప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద పోస్టుల భర్తీ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ గురువారం ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని బస్తీ దవాఖానాల యందు మెడికల్ ఆఫీసర్ (1), స్టాఫ్ నర్స్ (1),సహాయ సిబ్బంది (2),చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఎన్సిడి విభాగం నందు స్టాఫ్ నర్స్ (1) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని,అర్హులైన అభ్యర్థులు మార్చి 28 నుండి ఏప్రిల్ 3 వరకు కార్యాలయ పనివేళలలో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ కార్యా లయంలో సమర్పించాలని,వివరాలను జిల్లా అధికారిక వెబ్సైట్లో సంప్రదించాలని సూచించారు.

# సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాల శాఖ అధికారులతో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు, యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డుల జారీ, దివ్యాంగులకు సదరం శిబిరాల నిర్వహణ, మరణించిన వృద్ధాప్య పింఛన్ దారుల స్థానములో స్పౌజ్లకు పింఛన్ మంజూరు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో అర్హులైన కుటుంబాలను గుర్తించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకుల నిర్వహణ, స్వయం సహాయక సంఘాలకు విద్యార్థుల ఏకరూప దుస్తులు తయారీకై కేటాయింపు, జిల్లా కేంద్రంలో మహిళ శక్తి భవన నిర్మాణం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా వరి ధాన్యం కొనుగోలు కొరకు ఐకెపి ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొరకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో ఐకెపి ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలుకు సంబంధించి కమీషన్ పెండింగ్ ఉన్న ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన గన్నీ సంచులను అందించాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల కొరకు చేపట్టిన యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డుల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టరు అభినందించారు. దివ్యాంగుల కొరకు సదరం శిబిరాలు ఏర్పాటు చేసి, సహాయ ఉపకరణాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. ప్రస్తుతం పింఛన్ పొందుతున్న వయోవృద్ధులు మరణించి నట్లయితే వారి స్పౌజ్లకు అందే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు.సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో డెత్ మార్కింగ్, పర్మనెంట్ మైగ్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకంలో భాగంగా కుటుంబ పెద్ద మరణించినట్లయితే 20 వేల రూపాయలు అందించడం జరుగు తుందని, ఈ పథకంపై ప్రజలకు అవ గాహన కల్పించాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా మహిళ సంఘాలకు పెట్రోలు బంక్ లు నిర్వ హించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. మహిళ స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక స్వావలంబన లభించే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారీ చేసేందుకు అవకాశం కల్పించాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు అదనపు ఆదాయాన్ని సమకూర్చే విధంగా ప్రతి మండలంలో ఒక రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రమాద భీమా అవకాశం కల్పించడం జరిగిందని,సంబంధిత పత్రాలు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందే విధంగా పర్యవేక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటా యించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు యూనిక్ డిజేబులిటీ ఐడి కార్డులను జారీ ప్రక్రియలో ప్రజలందరికీ తెలిసే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగు తుందన్నారు. సదరం క్యాంపుల నిర్వహణ, పరికరాలు సమ కూర్చడం చర్యలతో పాటు దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పింఛన్ పొందుతూ మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం క్రింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే వారి కుటుంబ సభ్యులను గుర్తించి పథకం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రతి పాఠశాలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసే విధంగా స్వయం సహాయక సంఘాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామన్నారు. మహిళా సంఘాలలో ఎవరైనా సభ్యులు ప్రమాదవశాత్తు లేదా సాధారణ మరణం పొందినట్లయితే వారి కుటుంబానికి భీమా వర్తించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ఎల్డిఎం తిరుపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దివ్యాంగులు వైకల్యాన్ని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని,అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ, అలింకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య,అలింకో సంస్థ ప్రతినిధులు డాక్టర్ రంజిత్ రెడ్డి,రిషిగుప్తా లతో కలిసి దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించాలని,అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టీఫెన్ హాకిన్ పూర్తి అంగవైకల్యం కలిగి కదలలేని స్థితిలో మనోధైర్యంతో ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదిగి,దివ్యాంగులకు ఆదర్శంగా నిలిచాడని,సాధించాలనే పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. కొంత మంది 70 నుండి 90 శాతం వరకు అంధత్వం కలిగి ఉంటారని,కంటి లెన్స్ లు అందించి,కంటి చూపు మెరుగుపర్చవచ్చునన్నారు. చెవుటి దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. దివ్యాంగత్వం ఉన్న వారు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేస్తూ సాధారణ ప్రజల లాగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని, పుట్టిన పిల్లలలో ఏమైనా దివ్యాంగ లోపాలు గుర్తించి నప్పుడు చిన్నతనం నుండి వారికి ప్రత్యేక అవసరాలను అందించాలని సూచించారు. ఎంతటి సమస్య ఎదురైనా ముందడుగు వేయాలని,ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని,అధైర్యపడకుండా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు.సైనికులుగా పని చేసి ప్రమాదాలలో కాలు,చేతులు కోల్పోయిన వారికి రోబోటిక్ అవయవాలు ఏర్పాటు చేయడంతో వారు అందరిలా సాధారణ జీవితం ఏ సందర్భంలోను ధైర్యాన్ని కోల్పోకూడదన్నారు.అలింకో సంస్థ ద్వారా 17 లక్షల 50 వేల రూపాయల విలువ గల వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, బ్రెయిలీ కిట్లు,సిపి చైర్లు మొత్తం 215 ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయని,దివ్యాంగత్వం ఉన్న వారు సహాయ ఉపకరణాలతో సామాన్య జీవితం గడపవచ్చునన్నారు.శిబిరంలో సహాయ ఉపకరణాలు పొందిన వారు వాటిని ఉపయోగించే విధానంపై శిక్షణ పొందాలని,సంబంధిత పరికరాలలో ఏమైనా సమస్య తలెత్తి నట్లయితే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, భోజన వసతి,ఇతర సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరా మహిళా శక్తి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### స్త్రీ నిధి పథకంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

### నిలిచిన మందమర్రి పట్టణం

### అభినందించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/ మందమర్రి:-

మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మెప్మా పిడి మారుతి ప్రసాద్ లతో కలిసి ఏపిఎం లు, మండల సమాఖ్య నాయకులు, కార్యదర్శులు, సభ్యులు, ఆర్పి లు, సిఓ లు, టిఎంసి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంతో అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సూక్ష్మ పరిశ్రమల క్రింద 5684 యూనిట్లు ప్రతిపాదించగా, 90 శాతం గ్రౌండింగ్ జరిగిందన్నారు. ఇందులో మొబైల్ ఫిష్, మిల్క్ పార్లర్లు, మేకలు, గొర్రెలు, కోళ్ళ పెంపకం ఇతర వివిధ రకాల విభాగాలతో వ్యాపార రంగంలో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చిన్న వ్యాపారాలతో పాటు బోర్ డ్రిల్లింగ్, కుట్టు మిషన్లు, వ్యవసాయ డ్రోన్లు, ఫ్లయాష్ బ్రిక్, కకూన్ థ్రెడ్ తయారీ, పౌల్ట్రీ షెడ్లు వంటి రంగాలలో అవకాశం కల్పించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుచికరమైన తెలంగాణ పిండి వంటల తయారీ చేపట్టినట్లయితే శిల్పారామంలో ఒక స్టాల్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవిత భీమా, ప్రమాద భీమా సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం స్త్రీ నిధి పథకంలో మందమర్రి టౌన్ లెవల్ ఫెడరేషన్ సంస్థ రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానంలో నిలిచినందున సంస్థ సభ్యులైన మందమర్రి మున్సిపల్ టిఎంసి ఇంచార్జ్ ఏ రఘురాం, మహిళా సమైక్య సభ్యులకు అవార్డు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు నేత సుధాకర్‌కు నివాళులు అర్పించిన నమిండ్ల

కాజీపేట,27మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

మావోయిస్టు నేత అంకేశ్వరపు సుధాకర్ కు కాంగ్రెస్ పార్టీ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, టీపీసీసీ పూర్వ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ నివాళులు అర్పించారు. కాజీపేట మండలంలోని తరాలపల్లి గ్రామానికి చెందిన అంకేశ్వరపు సారయ్య అలియాస్ సుధాకర్ అసువులు బాసారు. గురువారం ఉదయం తరాలపల్లిలోని సారయ్య స్వగృహానికి ఆయన భాతికకాయం చేరుకోగా కాంగ్రెస్ పార్టీ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, టీపీసీసీ పూర్వ జనరల్ సెక్రటరీ నమిండ్ల శ్రీనివాస్ సారయ్య భాతికకాయంపై పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మాజీ సర్పంచ్ పుల్యాల యాదవ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్, వేల్పుగొండ చంద్రుడు, ఎర్ర గణేష్,



కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుబ్బాక మోహన్ గౌడ్, డేవిడ్, జవాజి రమేష్, మనుపాటి రాజు, ఇల్లందుల సంతోష్, రిపీక వినయ్, పోలేపాక వినయ్, తదితరులు ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మానుకోట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

## ఎన్నికల్లో విజయం సాధించిన తోట సుభాష్, టీం

**130 ఓట్లు ఆధిత్యంతో గెలిచిన తోట శుభాష్.**

**తెలంగాణా రాష్ట్రంలో చరిత్ర సృష్టించిన మానుకోట జిల్లా అసోసియేషన్ ఎలక్షన్ రాష్ట్రానికి వెన్నుముక**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక గురువారం ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు జిల్లాలోని సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో ఎన్నికలు జరిగాయి. ఎన్ని కలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఫోటో, గ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి సారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి,కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు, యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తుగా ఎలక్షన్స్ ప్రారంభం కావడంతో జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్లు ఎన్నిక స్థలానికి చేరుకొని తమ తమ ఓటును హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల అనంతరం ఎన్నికల కమిటీ ఓట్ల లెక్కింపు నిర్వహించగా, మహబూబాబాద్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మొత్తం సభ్యుల సంఖ్య 786 కాగా అందులో ఓటు హక్కును వినియోగించు కున్న వారి సంఖ్య 652 ఓట్లు ఇరు వర్గాలకు పోలైన ఓట్ల సంఖ్య తోట సుభాష్ ఏనుగు గుర్తుకు (392),నీలం రమేష్ ఇల్లు గుర్తుకు(262), 130 ఓట్ల మెజార్టీతో తోట సుభాష్ విజ యం సాధించారు. అనంతరం జిల్లాలోని ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు, అనంతరం డీజే సౌండ్ సిస్టంతో డ్యాన్సులతో ఊరేగింపు ఘనంగా నిర్వహించుకున్నారు.

# వడదెబ్బ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలం లోని చింతలకుంట తండా గ్రామంలో వడదెబ్బ తీవ్రత పైన ప్రజలకు తగు జాగ్రత్తల పైన సాంస్కృతిక సారధి కళా బృందం ద్వారా అవగాహన కల్పించారు ఏమి పనులు ఉన్నా ఉదయం 11 గంటల వరకు చూసుకొని సాయంత్రం ఐదు గంటల తర్వాత చూసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ధూపాటి శ్రీలత, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు. మాగి శంకర్.పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ. నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష. గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# టీజీ క్యాబ్ 24 వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మార్నేని రవీందర్ రావు



హైదరాబాద్,27మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన 24 వ సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్, జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పనితీరు పురోగతి పై, ఐటి రంగం, నెట్ వర్క్ పై, డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్, ఆర్బీఐ, నాబార్డ్ సర్కులర్ల అమలుపై, వ్యవసాయ రుణాలు, రైతు రుణమాఫీపై సమీక్ష నిర్వహించారు. అనంతరం టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా నియమితులైన ఎడ్ల కృష్ణారావు (వైకేరావు) ను రవీందర్ రావు బోర్డు డైరక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గత కొన్నిరోజులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించిన గోపిని బోర్డు డైరెక్టర్లతో, బ్యాంక్ అధికారులతో కలిసి చైర్మన్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డైరక్టర్లు, వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి, అడ్డి బోజారెడ్డి, మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు, కుంట రమేష్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు, మోహనయ్య, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్, టెస్కాబ్ సీజిఎం జ్యోతి, జీఎంలు సురేఖ, సుజాత, లత, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి






**ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విలీన సభ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దాసు జెండాను ఆవిష్కరించారు. నిజాంబాద్ జిల్లాలోని డిచ్పల్లి మండల కేంద్రంలో ఘనపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఫంక్షన్ హాల్ లో రాష్ట్రస్థాయి విలీన సభ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు శివ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు కార్మికులు సమ్మె చేస్తే,కెసిఆర్ నమ్మించి మోసం చేశారని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి అయిన ఇచ్చిన మాట ప్రకారం కార్మికులను పర్మనెంట్ చేసి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులకు మరణ శాసనం విధిస్తోందని శ్రీనివాస్ అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉండి పని చేస్తున్న సఫాయి కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. 2016 అక్టోబర్ 26 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం జాతీయత పేరు చెప్పి, నేడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మి వేసి కార్మికులను ఆకలితో చంపడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు. దేశంలో సుమారు 50 కోట్ల మంది కార్మికులు ఉండగా కేవలం ఐదు కోట్ల మందికి మాత్రమే సామాజిక చట్టాలు అమలవుతున్నాయని మిగిలిన కార్మికులందరూ అవస్థపడుతున్నారని ఆయన అన్నారు. ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ చట్టాలు జిపి మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు నిరుపేదలు, బహుజనులు, బహుజనులు కనుక వారికి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఒక కార్మిక కుటుంబం జీవించటానికి కనీస వేతనం 26,000 ఉండాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి, మరో దిక్కు సమస్యల రొంపిలో నెట్టడం భావ్యం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు మెరుగైన జీవనం కోసం ఐక్యంగా పోరాడి, సమస్యల్ని పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ, దేశానికి అన్నదాత రైతు, సంపద సృష్టికర్తలు కార్మికులు అని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతులను నిర్బంధిస్తోందనీ ఆయన అన్నారు. నిరుద్యోగం, ఆకలి, పేదరికం, అబద్ధాలు అసమానతలు, స్వాతంత్ర భారతములో ప్రజల్ని వేధిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సభలో ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య, శివబాబు, ఐఎఫ్టియు నిజాంబాద్ జిల్లా అధ్యక్షుడు బి. భూమన్న, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్యామసన్,గుగ్గిళ్ళ వెంకన్న, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయినాథ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సభలో యూనియన్ నాయకులు అబ్దుల్, సొప్పరిగంగాధర్,కార్తీక్, నర్సిరెడ్డి, సామెల్, దాల్మల్కి పోశెట్టిలతో పాటు ప్రజా సంఘాల నాయకులు సాయిరెడ్డి, శివకుమార్, మోపాల్ నరసయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకై చలో ఢిల్లీ


**జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు. బీసీల హక్కుల సాధనకై బీసీల పోరు గర్జనకు పిలుపునిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జన దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలోని ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీకి పిలుపునిచ్చిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ పోస్టర్లను నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తో పాటు బుస ఆంజనేయులు, పోల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్, చంద్రకాంత్, దారం భూమన్న, బాలన్న, అజయ్, వాసం జయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేషనలిస్ట్ కాంగ్రెస్ జనరల్ బాడీ మీటింగ్




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ మిటింగ్ స్థానిక నిజామాబాద్ జిల్లాలోని హొటల్ కపిలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి కె నరేష్ కుమార్, జాతీయ వర్కింగ్ కమిటీ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అబ్జర్వర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ నాయకత్వంలో మెకల శ్రీధర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విఠల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్టామక్ పర్సన్ జె గొపాల్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు లక్ష్మి జాదవ్, రాష్ట్ర లిగల్ అధ్యక్షుడు దేవిదాస్ చంద్,కార్యదర్శి లతారెడి రాష్ట్ర యువజన అధ్యక్షుడు అశితోష్ విద్యార్థి, అధ్యక్షుడు అబితోష్ శిల్ప రాథోడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ నేర్పే ఆచార్యుడు కాలం

**తెలంగాణ రచయితల సంఘం**

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్**



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కాలం ఎప్పటికీ క్రమశిక్షణ తప్పదని, వసంతాన్ని మోసుకు వచ్చే ఉగాది అందుకు నిదర్శనమని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనపురం దేవేందర్ అన్నారు. హైదరాబాదు కొండాపూర్ రామాలయంలో జరిగిన విశ్వా వసు ఉగాది వేడుకలలో ఆయన పాల్గొన్నారు. క్రమశిక్షణ నిరాడంబరత సమాజాన్ని ప్రశాంతత వైపు నడిపిస్తాయని,ప్రశాంతంగా ఉండడం, సమాజంలో ప్రశాంతతకి కారణం కావడం గొప్ప సంస్కృతి అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆయన కాలజ్ఞానం అనే కవితను వినిపించారు. హైదరాబాద్ సంస్కార భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ప్రముఖ సినీ రచయిత ఆకెళ్ళ శివప్రసాద్,సంస్కార భారతి అధ్యక్ష కార్యదర్శులు వేమూరి శ్రీధర్ చాణుక్య,బెజుగం శ్రీనివాస్, ప్రతినిధులు నిరంజన్ లు ఈ సందర్భంగా ఘనపురం దేవేందర్ ను సత్కరించారు. సాహితీవేత్తలు డాక్టర్ వేముల సత్య నారాయణ,గుత్తి వెంకట లక్ష్మి,లక్ష్మీ శాండిల్య,వేమూరి అనంత రామకృష్ణ శర్మ,స్వాతి పాల్గొన్నారు.




# మైనార్టీ యువత రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా మైనార్టీ కమ్యూనిటీ, ముస్లిం మైనార్టీ కమ్యూనిటీలకు చెందిన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి గురువారం ప్రకటనలో తెలిపారు. స్వయం ఉపాధి వ్యాపారాలను ప్రారంభించడంలో సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం పథకం ప్రారంభించిందని, అర్హులైన క్రైస్తవ, ముస్లిం మైనార్టీలకు గరిష్టంగా 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించి, 70 శాతం నుండి 100 శాతం వరకు రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండరాదని, రేషన్ కార్డు వివరాలు దరఖాస్తు ఫారంలో ఇవ్వబడతాయని, రేషన్ కార్డు అందుబాటులో లేని సందర్భంలో మాత్రమే అభ్యర్థి మీ-సేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. ముస్లిం మైనార్టీకి చెందిన వారు బిసి- ఈ, క్రైస్తవ మైనార్టీకి చెందిన వారు బిసి-సి, బాపిస్ట్ సర్టిఫికెట్లు తప్పక సమర్పించాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 55 సంవత్సరాలు (అమలు చేసిన సంవత్సరం జూలై 1 నాటికి), వ్యవసాయం, అనుబంధ రంగాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5వ తేదీ వెబ్ సైట్ ద్వారా చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు ప్రతిని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5లో గల జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో కార్యాలయ పనివేళలలో సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9989165891, 8886737682 సెల్ నంబర్లో సంప్రదించవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ పై బోధన్ పట్టణంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యా వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎయిడ్స్,వ్యాధి నియంత్రణ పై వ్యాస రచన పో టీ లు నిర్వహించారు. పోటీలను ప్రోగ్రాం ఆఫీసర్ వికాస్,పవన్,ప్రిన్స్పల్ ఓంకార్,కవిత పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-03-2025)M_times of varha main (13-2).qxd 3/28/2025 6:46 AM Page 4





# సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి సంఘాలకు చెల్లించేలా చర్యలు**

**కుట్టు కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**

**నవంబర్ వరకు జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి**

**సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





సెర్ప్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు.గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సీఈఓ డి. దివ్య దేవరాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ. యాసంగి మార్కెటింగ్ సీజన్లో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు నిర్వహణ జరపని పక్షంలో, ఆ కేంద్రాలను ఐకెపి మహిళా సంఘాలకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుని, వాటిని స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని, దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు జరిగేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని, పౌర సరఫరాల శాఖ, సెర్ప్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. దివ్యాంగులకు వైకల్య నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని తెలిపారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ లకు సూచించారు.మూడు నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి, స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ చార్జెస్ 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా నెలకొల్పబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హోటల్ వంటి వాటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటుకు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని అన్నారు.జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ బీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్, ఎల్డీఎం అశోక్ చౌహాన్, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, పౌరసంఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, మెప్మా పిడి రాజేందర్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థికి 3 వ ర్యాంకు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

అనంతసాగర్ గ్రామం చింతకాని మండలానికి చెందిన ధూమాల నిశాంత్ అనే విద్యార్థి ఖమ్మం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం జరిగింది. ఒక గ్రామీణ ప్రాంతంలో పుట్టి ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచలో చదువుతూ నవోదయ విద్యాలయం లో సీటు కోసం ప్రిపేర్ అవుతూ ఖమ్మం , పాలేరు లో ఉన్నటువంటి విద్యాలయంలో సీటును సాధించడం జరిగింది. ఖమ్మం డిస్టిక్ లెవెల్ లో 3 వ ర్యాంకు విద్యార్థి సాధించడం జరిగింది. శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ కరస్పాండెంట్ అయినటువంటి దివాకర్ రెడ్డి గమాట్లాడుతూ బాగా చదువుకుంటే ఉన్నత శిఖరాలను అవరోధించగలరని దానికి నిదర్శనమే ఈ దుమాల నిశాంత్ అని ప్రశంసించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అయినటువంటి వాహిని , సుధాకర్ రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపల్ రామారావు , వైస్ ప్రిన్సిపల్ తిరుపతిరావు , మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని దుమాల నిశాంత్ ని అభినందించడం జరిగింది.

## జిల్లా వైద్య శాఖ అధికారికి వినత పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఆధార్ బేస్డ్ అటెండెన్స్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ వన్,ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ కమిటీ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి కళావతి భాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో హెచ్ వన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి ఎన్ సందీప్,వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్,నిర్మల జ్యోతి,విజయ కుమారి,టీఎన్జీవో మధిర యూనిట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బలక్ష్మి,సభ్యులు పుణ్యవతి,రాజేశ్వరి,డెవిల్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలతో పర్యావరణంపై ప్రభావం





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి, రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని, పర్యావరణం పై సైతం ప్రభావం చూపే అవకాశం ఉంటుందని జిల్లాలోని బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ తెలిపారు. గురువారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో పోలీస్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు నకిలీ పత్తి విత్తనాల వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ మాట్లాడుతూ, గ్లైపోసిట్ నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, కొన్న, సరఫరా చేసిన, నిల్వ ఉంచుకున్న వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నకిలీ పత్తి విత్తనాల సమాచారం గురించి ఎవరికైనా తెలిసిన వెంటనే దగ్గర్లోని పోలీసులు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్ఐ ప్రసాద్, మండల వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు స్పందించిన ముఖ్యమంత్రి

**అసెంబ్లీ సాక్షిగా సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి**

**సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



సోమవారం రోజున జరిగిన అసెంబ్లీ సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఈ మధ్యకాలంలో తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ మాఫియా విస్తృతంగా జరుగుతున్నాయని ప్రస్తావించి మాట్లాడారు.అనేకమంది మధ్యతరగతి యువత ఈజీ మనీకి అలవాటుపడి ఈ బెట్టింగ్ ఊబిలో పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత ఈ యాప్స్ వలన పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారని దాని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడుతు న్నాయని ఈ మధ్య ఒక మీడియా పత్రికలో ఒక మాజీ మంత్రి ప్రమేయంతో ఈ యాప్స్ నిర్వాహణ జరిగిందని వస్తున్నా కథనాలపై విచారణ జరపాలని ప్రభుత్వం కేవలం కొందరు ప్రమోటర్లకు నోటీసులు పంపి కేసులు బుక్ చేసి చేతులు దులుపుకోవడానికే పరిమితం కాకుండా అసలైన దోషులను గుర్తించి ముఖ్యంగా యాప్ ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, గతంలో డ్రగ్స్ కేసు నిరుకార్చినట్టు కాకుండా ఈ బెట్టింగ్ మాఫియా పై పూర్తి స్థాయి విచారణ జరపాలని, దోషులు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకొవాలని అసెంబ్లీలో డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి బుధవారం అసెంబ్లీలో సిట్ వేసి విచారణకు ఆదేశించారు. బెట్టింగ్ యాప్ ల నుంచి యువతను రక్షించాలని, బెట్టింగ్ యాప్ ఓనర్లపై చర్యలు తీసుకోవాలన్నా డిమాండ్ కు స్పందించి ముఖ్య మంత్రి సిట్ ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించడం పట్ల ఎమ్మెల్యే ధన్పాల్ ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ పేరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని. ఇటీవల 69 జీవోను అనుసరించి కార్మికుల వేతనాలు తగ్గిస్తామని అధికారుల ప్రచారం మూలంగా కార్మికులలో తీవ్ర మానసిక ఆందోళన పెరుగుతుందని ఇది సరైన విధానం కాదని చట్ట వ్యతిరేకమని అందువల్ల వేతనాలను తగ్గించకూడదని ఆయన అన్నారు. అదేవిధంగా డ్రైవర్లకు ప్రభుత్వం గతంలో పెంచిన వెయ్యి రూపాయలను అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్నందున కార్మికులకు 11 గంటల వరకే విధులు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచని యెడల ఆందోళనను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అధ్యక్షుడు కే. భూపతి, ప్రధాన కార్యదర్శి ఏకనాథ్, పుణ్య నాయకులు శివ, సంజీవ్, శ్యామ్, జనార్దన్, కార్మికులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలోని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే అబ్దుల్ మజీద్ నివాసంలో.చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ నాయకులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు హాజరై పలువురు మాట్లాడూతూ. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చేసే కఠిన ఉపవాస దీక్షలు ఫలించాలని ఆ అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముందడుగు వేసి ప్రజలను సంతోషాలతో ముందుకు తీసుకువెళు న్నారని అన్నారు. ఇఫ్తార్ విందులతో పాటు ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర ఆత్మ కమిటీ డైరెక్టరలు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కాంగ్రెస్

## నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

పట్టణ నాయి బ్రాహ్మణ నూతన కార్య వర్గన్ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, అధ్యక్షులు మంగళూరు సాయి కుమార్, ఉపాధ్యక్షులు జొన్నల వేణు, క్యాషియర్ కడెం దేవరాజు, కార్యదర్శి దుబ్బాక మురళి, సంయుక్త కార్యదర్శి నవీన్, ముఖ్య సలహాదారులు మంగళారపు సుదర్శన్, జనపాల రామసామి ఎన్నికయ్యారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
28-03-2025


# మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

**రక్త దానం, నేత్ర దానం చేయండి-**

**ప్రాణ దాతలు కండి..ప్రేమ్ కుమార్**

**కార్యక్రమంలో పాల్గొన్న మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ 3వ ఫేస్ (మంజీరా (లులూ ) మాల్ ప్రక్కన ) గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నందు అఖిల భారత రామ్ చరణ్ యువత నిర్వాహకులు సందీప్ ధనపాల్ , అరవింద్ చెర్రీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగ కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక అతిథిగా ఆల్ ఇండియా చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ మేనేజర్ రవణం స్వామి నాయుడు విచ్చేసి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతు మెగాస్టార్ చిరంజీవి రక్త దానం, నేత్రదానం ద్వారా ఇతరులకి ప్రాణ దానం చేయవచ్చుని సేవా దృక్పథంతో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ని ప్రారంభించారని , ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణం పోసిన వారవుతారని , ప్రపంచం లోనే తయారు కాని వస్తువు ఏదైనా ఉందంటే అది కేవలం రక్తం మే అన్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 40వ పుట్టినరోజు సందర్భంగ చిరంజీవి స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన యువకులు సందీప్, అరవింద్ లను అభినందించి, రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, జనసేన నాయకులు భోగాది వెంకటేశ్వరరావు, కలిగినిడి ప్రసాద్ , పులగం సుబ్బు , యాళ్ళ శిరీష మరియు మెగా అభిమానులు ఊచా రాంబాబు (భుట్టో) , నూతి రాంబాబు , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు ...

# డ్రగ్స్ సైబర్ నెలలపై అవగాహన ఎస్సై క్రాంతి కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు. బెట్టింగ్,గంజాయి డ్రగ్స్ మొత్తం అందుపుపై పోలీస్ కళాబృందాలతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి హెడ్ కానిస్టేబుల్ వెంకయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సైబర్ నెరగాల్లు ఆన్లైన్ బెట్టింగ్ గంజాయి డ్రగ్స్ మత్తుమందులు గుట్కాలపై పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు యువతి యువకులు చదివినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురికావద్దు బ్యాంకు ఖాతా ఎటిఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలియపరచరాదు ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు మెసేజ్లలో వచ్చే బ్లూ లింకు అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. పైన చెప్పిన నిబంధనలను తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించడం వలన ప్రమాదాలు జరుగుతాయని నిదానంగా వాహనాలను నడపాలని తెలియజేశారు. ఎవరైన సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతివారు సమాచారం బ్యాంకు వివరాలు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో వైరుగతంగా చేయొద్దన్నారు. విద్యార్థులు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు బానిసలు కావద్దన్నారు. ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారిని సంప్రదించాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలన్నారు అనంతరం పోలీస్ కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటల తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ కుమార్ రెడ్డి, కానిస్టేబుల్ రవికుమార్, రమేష్,సాయి,పోలీస్ కలబృందం ఇన్చార్జి ఎల్లయ్య గోపయ్య ఈశ్వర చారి కృష్ణ ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగంపల్లి, మియాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు శంషాబాద్ ఎయిర్పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులకు శుభవార్త

**ప్రతి 50 నిమిషాలకు ఏసీ పుష్పక్ బస్సులు నడపబడును..**

**ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరు..**

**కూకట్ పల్లి డిపో ఆర్ ఏం అపర్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి






లింగంపల్లి, దాని పరిసర ప్రాంత ప్రజలకు ఏకే రూట్, లింగంపల్లి నుండి శంషాబాద్ ఆర్. జి. ఐ. ఏ ఎయిర్పోర్ట్ వెళుటకు ప్రతి 50 నిమిషాలకు ఏసీ పుష్పక్ బస్సు ఆపరేట్ చేయబడును .ఈ బస్సు లింగంపల్లి నుండి చందానగర్, ఆల్విన్ ఎక్స్ రోడ్,హాఫీజ్ పేట్, కొండాపూర్, కొత్తగూడ, గచ్చిబౌలి మీదుగా ఎయిర్పోర్ట్ వెళ్ళబడును. అలాగే ఏజె రూట్ మియాపూర్ నుండి ఎయిర్పోర్ట్ కు వయా జేఎన్ టి యూ, శిల్పారామం, హైటెక్ సిటీ, రాయదుర్గం, బయోడైవర్సిటీ, గచ్చిబౌలి మీదుగా ప్రతి 15 నిమిషాల వరకు ఏసి బస్సు నడపబడును. ఏకే రూట్ లింగంపల్లి నుండి ఎయిర్ పోర్ట్ కు మొదటి బస్సు 5:45 లాస్ట్ బస్సు 20:45, ఏజె రూట్ మియాపూర్ నుండి ఎయిర్పోర్ట్ కి మొదటి బస్సు 00:15 లాస్ట్ బస్సు 23:45.లింగంపల్లి,అల్విన్ ఎక్స్ రోడ్ మియాపూర్, జె ఎన్ టి యూ నుండి ఎయిర్ పోర్ట్ కు రూపాయిలు %=ం% 300 శిల్పరామం, కొండాపూర్, కొత్తగూడ, గచ్చిబౌలి నుండి రు! 250 రూపాయలు చార్జీ తీసుకొనబడును.ఇట్టి అవకాశాన్ని లింగంపల్లి, మియాపూర్, జె ఎన్ టి యూ, బెల్, పటాన్ చెరువు, పరిసర ప్రాంత ప్రయాణికులు సద్వినియోగం చేసుకోగలరని మనవి.డిప్యూటీ ఆర్ ఏం కూకట్ పల్లి అపర్ణ కళ్యాణి ,సెల్.నెంబర్.. 9959226148....


# పి.ఎ.సి.యస్ నాగులవంచ సంఘ కార్యాలయంలో మహాజనసభ సమావేశం.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పి.ఎ.సి.యస్ నాగులవంచ సంఘ కార్యాలయంలో మహాజనసభ సమావేశం జరిగింది సంఘ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ అభివృద్ధి విషయాలపై అధ్యక్షుల వారు మాట్లాడుతూ సంఘము 2024-25 గత సంవత్సరం లాభంతో కలుపుకొని ఈ సంవత్సరం రూపాయలు 12500000/-లాభం ఆజించటం జరిగిందని. ఎరువుల వ్యాపారము. మూడు కోట్ల 10 లక్షల రూపాయలకు నిర్వహించగా లాభము నాలుగు లక్షల 50 వేల రూపాయలు వచ్చినదని, విత్తనాల వ్యాపారము 9 లక్షల పదివేల రూపాయలు చేయగా 45 వేల రూపాయలు లాభం వచ్చిందని, ఈ సంవత్సరము రైతుల నుంచి 1150 మంది రైతులు అప్పులను 980 మంది రైతుల వడ్డీలు కట్టి రెన్యువల్ చేసుకున్నారని, రుణమాఫీ అయిన వారికి తిరిగి అప్పులు ఇవ్వడం జరిగినదని మొత్తం రుణమాఫీ 1162 సభ్యులకు గాను 8 కోట్ల 52 లక్షలకు 801 మందికి ఐదు కోట్ల 45 లక్షల రుణమాఫీ వచ్చిందని ఇట్టి రుణమాఫీ వచ్చిన సభ్యులందరికీ తిరిగి రుణములు బట్వాడా చేయడం జరిగిందని మరియు నాబార్డు వారి ద్వారా నిర్మాణం చేసిన గోదాము ద్వారా అద్దెలు మరియు గోదాములో నిలువ చేసుకున్న రైతుల పంటలపై ఇచ్చిన అప్పులకు వడ్డీ కలిపి తొమ్మిది లక్షల రూపాయల ఆదాయం సమకూరిందని . తెలియజేసినారు.కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జనార్దన్ రెడ్డి కి నివాళులర్పించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

జాజిరెడ్డి గూడెం (అర్వపల్లి) మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్రీ సూర్యదేవాలయ వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా.. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ లోని హయత్ నగర్ లోగల వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి.. కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

# ఆరుతడి పంటలపై శిక్షణ కార్యక్రమం.




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని బస్వాపురం రైతు వేదికలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని రామకృష్ణాపురం బసవపురం రాఘవపురం గ్రామానికి గ్రామాల నుంచి 19 మంది రైతులను ఎంపిక చేసినారు వన్ 109 వరికి బదులు ఆరుతడి పంటలైన పెసర మినుము మొక్కజొన్న సాగు చేయటం వలన నీటి వినియోగం తగ్గడంతో పాటు ఆర్థికంగా లాభం చేకూరుతుందని వారు తెలిపారు. కార్యక్రమ డాక్టర్ గోవర్ధన్ ,డాక్టర్ రుక్మిణి దేవి, ప్రగతి కుమారి ,విజయ్ చంద్ర, నాగజ్యోతి ,భరత్ ,మండల వ్యవసాయ అధికారిని ఎస్ మానస ,విస్తరణ అధికారి అయేషా ,వినయ్ ,సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సార్ వచ్చిన సంగతే తెలియదు...

**జిల్లా అదనపు కలెక్టర్ వచ్చిన మీడియా కు చెప్పని వైనం..**

**అదనపు కలెక్టర్ గాంధారి మండల కేంద్రంలో పర్యటన..**




టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

సాక్షత్తు జిల్లా అదనపు కలెక్టర్ వచ్చిన వారికి చెప్పేది ఏందీ అనుకున్నారు కాబోలు...వివరలోకి వెళ్ళితే కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రం నికి బుధవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసులు విచ్చేసి మండల కేంద్రం లో పలు గ్రామ లో పర్యటన చేయడం జరిగింది. అయితే గుర్జల్ లో ఇందిరమ్మ ఇల్లు, శనిటైషన్ గురుంచి జిపి సెక్రటరీ అడిగి తెలుసుకోవడం అంతేకాకుండా బ్రాహ్మణపల్లి లో మంజూరైనా ఇందిరమ్మ ఇళ్ల జాబితా లో ఎలాంటి లోపాలు జరగకుండా పక్కడ్ బందీగా పనులు చేపట్టాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి పే దబారికి ప్రభుత్వం ఈ పథకానికి అమలు చేసినట్లు దీన్ని క్షేత్ర స్థాయిలో పక్కడ్ బంధీగా అమలు చేయాలనీ ఎంపిడివో రాజేశ్వర్ కు తెలపడం జరిగింది. అంతేకాకుండా అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల జాబితా పరిశీలించడం జరిగింది. అదనపు కలెక్టర్ వెంట ఎంపిడివో కార్యాలయ సిబ్బంది,ఆయా జిపి ల సెక్రటరీ లు పాల్గొనడం జరిగింది

# రూ.82,000 పలికిన మొండిసడక్ -నర్సాపూర్ తైబజార్ వేలం

**కైవసం చేసుకున్న పండిత్**

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలం లోని మొండి సడక్ -నర్సపూర్ గ్రామం లో గురువారం తైబజార్ వేలం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి నగ్మా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చుట్టూ ప్రకాల గ్రామాల ప్రజలు ఈ వేలం లో పాల్గొన్నారని ఆమె తెలిపారు. నిర్వహించిన వేలం లో మేగవత్ పండిత్ రూపాయలు 82000/- కైవసం చేసుకున్నారని తెలిపారు

# అనారోగ్యంతో తెలుగుదేశం క్రియాశీల కార్యకర్త మృతి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామ తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యుడు వంగర మల్లయ్య అనారోగ్య కారణాల వలన మృతి చెందినారు. మృతి పట్ల రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,తెలుగుదేశం నాయకులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు ,టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, సామినేని బాబురావు,తోటకూరి చిన్న,బట్టు తిరుపతిరావు,సిపిఎం నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, రావు,రౌతు అప్పారావు, తోటకూరి వెంకట నరసయ్య తదితరులు సంతాపం తెలిపినారు.

# డీలిమిటేషన్‌తో నష్టం

(మొదటి పేజీ తరువాయి)..

కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు వాటా తక్కువ వస్తున్నది. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉంది' సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ విధానాలను ప్రజల ముం దు ఉంచేందుకే సభలోఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే పోరుబాట పడతామని ప్రకటించారు. త్వర లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మాజీ కుందూరు జానా రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ప్రసంగం అనంతరం స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్మానాన్ని సభ ఆమోదానికి ఉంచారు. ఆయా పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి.

TIMES OF VARTHA (28-03-2025)M_times of varha main (13-2).qxd 3/28/2025 6:47 AM Page 6



# జెఎన్‌టియూ హెచ్ వైస్ ఛాన్సలర్ ట్రోఫీ విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన రిజిస్ట్రార్, ఏసీపీ





## నిరంతరం శ్రమించడం వల్ల ఓటమి మీ ముందు తలవంచుతుంది..

## ఆత్మస్థైర్యం, ఉన్నత స్థాయిలో నిలబడుతుంది... రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జేఎన్ టియూ హైదరాబాద్ స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25 %డ% 26 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఖో-ఖో, కబడ్డీ వైస్ ఛాన్సలర్ ట్రోఫీ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జేఎన్ టి యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచి మానసిక ఒత్తిడిని తొలగిస్తాయని పేర్కొన్నారు. "గెలుపు-ఓటములు సహజమే, కానీ ప్రయత్నించకపోవడం కంటే ప్రయత్నించి ఓడిపోవడమే మేలు" అని తెలిపారు. క్రీడాకారులకు ఆల్ ఇండియా స్పోర్ట్స్ కోటా ద్వారా గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల్లో అవకాశాలు ఉంటాయని తెలిపారు. విజేతలు: ఖో-ఖో (పురుషులు): జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ (ప్రథమ), సిఎంఆర్ సెట్ మేడ్చల్ (ద్వితీయ). ఖో-ఖో (బాలికలు): జి. నారాయణమ్మ కాలేజ్ (ప్రథమ), సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ మేడ్చల్ (ద్వితీయ). కబడ్డీ (పురుషులు): వి.జె.ఐ.టి కాలేజ్ (ప్రథమ), ఎంఎల్ఆర్ఐటి కాలేజ్ (ద్వితీయ), కబడ్డీ (బాలికలు): ఐఏఆర్ఈ కాలేజ్ (ప్రథమ), విజేఐటి కాలేజ్ (ద్వితీయ). ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ నల్లగొండ అశోక్, కే. ఫణి కుమార్, సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కేపీహెచ్‌బీ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మహ్మద్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ రహీం, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉపవాస దీక్షలో ఉన్నటువంటి ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఖర్జూరం తినిపించి ఉపవాసాన్ని విరమించారు.. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ రహీం, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు...

# లబ్ధిదారులకు సి.ఏం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు...



టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్‌కు చెందిన బండారు సూర్యప్రకాష్ (తండ్రి బి. వెంకటేశ్వరావు)కు సి.ఏం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ:100000 /- రూపాయల చెక్కును, మహమ్మద్ పీర్ అహ్మద్ (తండ్రి అమీన్ షబ్ )కు 200000 /- రూపాయల చెక్కును అందజేశారు.. కమిషనర్ ఈ రకంగా మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తుంది.

# క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించండి

## సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



గాజులరామారం లోని సర్వేనెంబర్ 305,307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులు పోలీస్ అధికారులు,రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్రి కాకుండా పగలు కూడా టిప్పర్లను పెట్టి చదును చేస్తున్నారని, వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నాయకత్వం నేడు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నెల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికారులు అక్రమంగా డంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసిన ప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్రి కాకుండా, పట్టపగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని, ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారి పైన కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను మరియు టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు...

# క్యూరింగ్ లేదు అధికారి పర్యవేక్షణ లేదు..

వర్ధన్నపేట,27మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి పర్వతగిరి బిటి రోడ్డు నిర్మాణం గత 6 నెలలుగా కొనసాగుతూనే ఉంది. అయితే అయిన పనులకు అధికారి పర్యవేక్షణ లేక కనీసం క్యూరింగ్ చేసి పని కూడా చెయ్యడం లేదు. గత వారం క్యూరింగ్ ఎందుకు చెయ్యలేదని ఏ.ఈ అభిలాష్ ను వివరణ కోరగా మోటార్లు రిపేర్ వచ్చాయని తెలిపాడు. రిపేర్ అయినవి క్యూరింగ్ చేస్తున్నామని తెలిపినప్పటికి గురువారం అటుగా వెళ్లగా కల్వర్టులకు క్యూరింగ్ చేయకపోగా 10:00 గంటలైనా కనీసం గుత్తేదారు, సూపర్వైజర్, అధికారి పర్యవేక్షణ కూడా లేకపోవడం గమనార్హం. రోడ్డు పొడుగుతా ఉన్న రైతుల పొలాల్లో ఉన్నటువంటి సైఫోన్స్ పగలకొడుతూ చేతికొచ్చిన పంటకు నీరందకుండా చేస్తున్నారని రైతులకు పంట నష్టం వచ్చేలా చేస్తున్నాడని అధికారి పర్యవేక్షణ లేకపోవడమే కారణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండి పనులను ఎ అధికారి కనీసం ఈ సమయానికి కూడా అధికారి పత్తాలేదని రైతులు తెలిపారు.



# వ్యవసాయ యాంత్రికరణ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

## మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్

వర్ధన్నపేట,27మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



వ్యవసాయ యాంత్రికరణ పథకానికి మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. వర్ధన్నపేట మండలం లో వ్యవసాయ భూమి కలిగి ఉండి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా వ్యవసాయ యంత్ర పరికరాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జనరల్ కేటగిరిలో 40, ఎస్సీ, ఎస్టి (చిన్న, సన్నకారు రైతులు) క్యాటగిరి వారికి 50% సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు తమ అప్లికేషన్ ఫారం నింపి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా వర్ధన్నపేట మండలానికి 6 బ్యాటరీ స్ప్రేయర్లు, 6 పవర్ స్ప్రేయర్లు, 2 రోటవేటర్లు, 1 సీడ్ డ్రిల్స్, 3 ప్లవ్, 1బ్రష్ కట్టర్, 1 పవర్ వీడర్, 1 ట్రాక్టర్ యంత్రాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన రైతులు వీటి కోసం త్వరలోనే తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

# మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య

వర్ధన్నపేట,27మార్చి, టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హై కమాండ్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన మాదిగ కులానికి మంత్రి వర్గ విస్తరణలో ప్రాధాన్యత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ నియోజకవర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించకపోవడంతో పాటు ఇటీవల ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా మాదిగలకు అవకాశం కల్పించ లేదనే విషయాన్ని గుర్తు చేస్తున్నామన్నారు. రాబోయే రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగ కులానికి రెండు మంత్రి పదవులు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు, మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర పోలిటి బ్యూరో సభ్యుడు ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, నాయకులు మరుపట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మేనకోడలు భూమిని కాజేసిన మేన మామ

● అనాధగా వదిలేసిన వైనం



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మానవ సంబంధాలు మంట కలిసి పోతున్నాయి. నాడు తల్లి తండ్రి లేకున్న మేనమామ ఉండాలి అని ఎంతో గొప్పగా మానవ సంబంధాలను గుర్తు చేసేవారు పెద్దలు. ఆ రోజుల్లో మేనమామ అంటే ఆడపిల్ల జీవితానికి అంత భరోసా ఉండేది . కానీ నేడు కంచె చేను మేసే అన్న చందంగా మేనకోడలు భూమిని మేనమామ కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలో ని ప్రస్తాల గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య తన కూతూరు శంకరమ్మని జాజిరెడ్డిగూడెం మండలం అడివేముల గ్రామానికి చెందిన జటంగి లింగస్వామి కి ఇచ్చి వివాహం చేశారు. కొన్ని సంవత్సరాలు గడిచాక శంకరయ్య మరణించగా తన సోదరి కి ఇచ్చిన వరకట్నాని తిరిగి ఇవ్వాలని నోముల లింగయ్య పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా లింగస్వామి అన్నదమ్ములు ఒక లక్ష 37వేల రూపాయలు వరకట్నం తిరిగి చెల్లించారు. జటంగి శంకరమ్మ కూతురు జటంగి శిరీష చిన్నపిల్ల కావడంతో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటానని చెప్పి ఆ డబ్బులతో నాలుగో ఎకరాల భూమిని కొనుగోలు చేసినారు. అదేవిధంగా సూర్యాపేట చంద్రన్న కుంట నాగులమ్మ గుడి దగ్గర దాదాపు గుంట ఫ్లాట్ కొనుగోలు చేసినారు. 2010 సంవత్సరంలో నా తల్లి శంకరమ్మ మరణించగానే నన్ను అనాధ ఆశ్రమం లో చేర్పించినారు అని జటంగి శిరీష ఆవేదన వ్యక్తం చేశారు.

# కస్టమర్ల సౌకర్యార్థం వాటర్ డిస్పోసల్ ప్రారంభించిన ముత్తూట్ ఫైనాన్స్



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్ :

ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ బిక్కనూర్ బ్రాంచ్ నందు వేసవికాలం సందర్భంగా కస్టమర్ల సౌకర్యార్థం కూలింగ్ వాటర్ డిస్పోస ల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బ్రాంచ్ మేనేజర్, చంద్రమౌళి, సాక్షి రిపోర్టర్ నాగరాజు, దిశా రిపోర్టర్ రవి, బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2వేల వీసా దరఖాస్తులు రద్దు

(మొదటి పేజీ తరువాయి)..

విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కు భారత ఆందోళనను వివరించారు. అప్పట్లో ఆయన వీసాల జారీలో జాప్యానికి కోవిడ్ -19 ను సాకుగా చూపారు. ఈ జనవరిలో ట్రంప్ రెండో సారి అధ్యక్షుడు అయిన తర్వాత కూడా జైశంకర్ వీసాల జారీలో జాప్యంపై అమెరికా అధికారులను సంప్రదించారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 28-03-2025


## అక్రమ వెంచర్‌పై చర్యలకు కమిషనర్ వెనకడుగు..!





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో అక్రమ వెంచర్లు గత కొంతకాలంగా, రియాల్టర్లు ఏదేచగా ప్లాట్లను అమ్మకాలు చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకున్నా, ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపుకోవడం జరిగింది. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వినగర్ ప్రాంతంలో ఎలాంటి నోటీసులు లేకుండా ఆ పట్టాభూమికి సంబంధించిన రైతులు గోడను నిర్మించుకోగా కమిషనర్ కూల్చిన ఘటన జరిగింది. దాని వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 60, 62 లో ఓ రియాల్టర్ కు సంబంధించిన అక్రమ వెంచర్ ఉన్నప్పటికీ ఆ వెంచర్ పై చర్యలు తీసుకోకుండా అందులో రెండు మూడు రాళ్ళు మాత్రమే తొలగించి, కొత్త నాటకానికి కమిషనర్ తెరలేపడంతో చర్చనీయాంశంగా మారింది. ఆ అక్రమ వెంచర్లో రాళ్లు తొలగించకుండా రియాల్టారుకు కొమ్ము కాయడంతో పాటు.. రైతులకు సంబంధించిన భూమిలో వారు నిర్మించుకున్న గోడను కమిషనర్ తొలగించిన తీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రియాల్టర్, కమిషనర్ ను సైతం బుట్టలో వేసుకున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. రియాల్టర్ల రీల్ దందాకు, కమిషనర్ కథానాయకుడిగా కనిపించడం విశేషం. ఒక అక్రమ వెంచర్లు వేసే రియాల్టర్ ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తే రైతులకు సంబంధించిన గోడను కూల్చివేయడం కమిషనర్ కు సరికాదని వాపోతున్నారు. అక్రమ వెంచర్ల దందాకు అధికారులు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని.. ఇలాంటి రియాల్టర్ల నయా దందాకు కమిషనర్ సహకరించడం పై జిల్లా కలెక్టర్ స్పందించి రియాల్టర్ల అక్రమ వెంచర్ల వ్యవహారంపై వారికి కొమ్ముకాస్తున్న కమిషనర్ పై, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ప్లాట్ల కొనుగోలుదారులకు న్యాయం చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

### అక్రమ వెంచర్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.

### తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

ఈ అంశంపై విలేకరులు చరవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా సర్వినగర్ అక్రమ వెంచర్లకు ఎవరికి ఎలాంటి అనుమతులు లేవని, రైతులు నిర్మించుకున్న గోడకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, పక్కనే ఉన్న రియాల్టర్ అక్రమ వెంచర్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా.. వెంచర్ నిర్వాహకునికి రేపు నోటీసులు ఇచ్చి రాళ్లను పూర్తిగా తొలగించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం కోసమేరుపు..

## గేటు బందున్నా.. పట్టాలు దాటుతున్నారు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



రైల్వేగేటు బందు చేయడంతో రైల్వే ట్రాక్ పై ఫీట్లు ప్రదర్శిస్తూ ట్రాక్ దాటేందుకు పాట్లు పడుతున్నారు. గమ్యానికి చేరుకోవాలని ట్రాక్ పై కష్టపడుతూ బైక్ లను దాటిస్తున్నారు.ఈ ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకొంది.రైల్వే స్టేషన్లలో మరియు రైల్వే ట్రాక్‌లు దాటేటప్పుడు ప్రజలు సురక్షితంగా ఉండాలని భారతీయ రైల్వేలు పదే పదే సలహా ఇస్తున్నాయి.అయితే,ఈ హెచ్చరికలను తరచుగా పట్టించుకోక పోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి.నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బోధన్ - నిజామాబాదు ప్రధాన రహదారిపై గల రైల్వే ట్రాక్ మరమ్మత్తులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేశారు.దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని రైల్వే అధికారులు సూచిస్తూ సాటా పూర్ గేటు వద్ద సూచికలను ఏర్పాటు చేశారు. అయితే స్థానికులు అవేమి పట్టించుకోకుండా నయాబాది నుండి గ్రామంలోకి బైక్ పై వెళ్లేందుకు ప్రత్యామ్నాయం మార్గం ద్వారా దూరమవుతుందని మరమ్మతులు కొనసాగుతున్నా రైల్వే ట్రాక్ పై నుండి దాటుతున్నారు. బైక్ లతో ట్రాక్ పై నుండి దాటేందుకు ఫీట్లు ప్రదర్శిస్తున్నారు.

## మీవన్నీ కోతలే

(మొదటి పేజీ తరువాయి)..

8 వేల కోట్లు ఎగ్గొట్టారని, యాసంగిలో 8వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే 3500 కోట్లు ఇచ్చి, 4500 కోట్లు ఎగ్గొట్టారని చెప్పారు. అంటే 8o4 = 12 వేల కోట్ల రూపాయలు రైతుభరోసా ఎగ్గొట్టారని, అవే డబ్బులు రుణమాఫీలో కలిపారని ఆరోపించారు. 20 వేల కోట్లలో 12 వేల కోట్లు తీసేస్తే, ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ కేవలం 8 వేల కోట్లు మాత్రమే అని, చెప్పింది 31 వేల కోట్లు.. చేసింది 8 వేల కోట్లు అని పేర్కొన్నారు.

### సిఎం చెప్పింది తప్పు అని చెప్పినందుకు భట్టికి ధన్యవాదాలు

16 నెలల కాంగ్రెస్ పాలనా కాలంలో అప్పులు కట్టడానికి 88,564 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని మంత్రి భట్టి విక్రమార్క 7 గంటల 44 నిమిషాలకు చెప్పారని, సిఎం రేవంత్‌రెడ్డి ఇదే విషయమై 3.58 నిమిషాలు అసెంబ్లీలో ఏం చెప్పారని తెలిపారు. తాము 1,53,359 కోట్లు అప్పులు, మిత్తీల కింద చెల్లించామని చెప్పారని, అంటే నాలుగు గంటల్లోనే ఎంత మారిపోయిందో చూడాలని కోరారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా వాస్తవం చెప్పారని, సిఎం బురిడీ కొట్టించి కార్పొరేషన్ అప్పులు కూడా కలిపి చెప్పారని విమర్శించారు.అసెంబ్లీలో పెట్టిన కాగ్ రిపోర్టు 12వ పేజీలో కూడా అదే చెప్పారని వివరించారు. మొత్తానికి సిఎం చెప్పింది తప్పు అని భట్టి విక్రమార్క చెప్పినందుకు హరీష్‌రావు ధన్యవాదాలు తెలిపారు. ఫామ్ బీ -5 ప్రకారం, కాగ్ రిపోర్టు ప్రకారంగా బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు 5 లక్షల 17 వేల కోట్లు అని తేలిందని, అందులో ప్రభుత్వం కట్టని కార్పొరేషన్ అప్పులు, గత ప్రభుత్వ అప్పులు తీసేస్తే 4 లక్షల 18 వేల 284 కోట్లు మాత్రమే (ఎప్ఆర్బీఎం, కాళేశ్వరం, మిషన్ భగీరథ కలిపి) అని తెలిపారు. మంత్రి భట్టి విక్రమార్క పెట్టిన బడ్జెట్ ప్రకారం చూసినా అప్పు 4,22,674 కోట్లు మాత్రమే తెలిపారు.

## సన్‌రైజర్స్ పై లక్నో విజయం

ఐపిఎల్‌లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయం చవిచూసింది. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన పోరులో లక్నో ఐదు వికెట్ల తేడాతో హైదరాబాద్‌ను చిత్తు చేసింది. లక్నోకు ఇది తొలి విజయం కాగా, సన్‌రైజర్స్ మొదటి పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, 3 సిక్సర్లతో 47 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ రెడ్డి (32), క్లాసెన్ (26), అంకిత్ వర్మ 13 బంతుల్లో ఐదు సిక్సర్లతో 36 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన లక్నో 16.1 ఓవర్లలోనే కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ అద్భుత బ్యాటింగ్‌తో లక్నోను గెలిపించారు. మార్ష్ 7 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 52 పరుగులు చేశాడు. ఇక విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన పూరన్ ఆరు సిక్స్‌లు, మరో 6 ఫోర్లతో 26 బంతుల్లోనే 70 పరుగులు సాధించాడు. చివర్లో సమద్ 8 బంతుల్లోనే అజేయంగా 22 పరుగులు చేసి జట్టు విజయంలో తనవంతు పాత్ర పోషించాడు.



## ప్రతీకార రాజకీయాలు తగదు

(మొదటి పేజీ తరువాయి)..

ఫరక్‌పడదూ.. మీరు ఏమిచేసుకున్నా ఫరక్ పడదూ, మీకు సిఎంపదవి శాశ్వతం అనుకుంటున్నారు కానీ, ఏదీ శాశ్వతం కాదు అని కెటిఆర్ ముఖ్యమంత్రికి హితవుపలికారు.

### సిఎంలో ఫ్రస్టేషన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో ఫ్రస్టేషన్‌లో ఉన్నారు, సిఎంలో రాము, రెమో మాదిరిగా అపరిచితుడు కనిపిస్తు న్నాడు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అరాచకం చేశారని అంటు న్నారు, 14 ఏండ్లుగా ఆర్థిక శాఖలో రామకృష్ణరావు బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు, మరి ఎందుకు అయన్నే కొనసాగిస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు. రుణమాఫీపై కొడంగల్ లేదా సరిసిల్లా నియోజకవర్గాల్లో ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి చర్చించేందుకు ప్రభుత్వం సిద్దమా అని కెటిఆర్ ప్రశ్నించారు.

## అవయవదానానికి నేను రెడీ

(మొదటి పేజీ తరువాయి)..

ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రత్యేకతలు కల్పిస్తే అవయవదానాలను మరింత ప్రోత్సహించినట్టవుతుందని చెప్పారు.

బీఆర్ఎస్ సభ్యులు డాక్టర్ సంజరుకుమార్ మాట్లాడుతూ%ఔ%బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్‌లో గైడ్‌లైన్స్‌ను కఠినంగా రూపొందించాలని సూచించారు. బీజేపీ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ..అవయవదాన బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అవయవ దానంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే సమయంలో ఆర్గాన్ ట్రేడింగ్ అరికట్టాలని సూచించారు. అవయవాల మార్పిడి అనే సుదర్ఘీమైన ప్రక్రియ అనీ, 8, 10 గంటల పాటు డాక్టర్లు శ్రమతో కూడుకున్న ఆపరేషన్‌చేస్తారని తెలిపారు. నిమ్స్‌లో అవయవాల మార్పిడి ప్రక్రియ విజయవంతంగా సాగుతున్నదని చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..ఉస్మానియా ఆస్పత్రిలో గ్యాస్ట్రో ఎంటరాలజీ హెచ్‌ఓడి డా. మధుసూదన్ అనేకమంది పేదలకు ఉచితంగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలు చేసి ప్రాణాలు కాపాడారు. ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. అలాంటి వైద్యులుంటే పేదలకు సరైన వైద్య సేవలు అందే అవకాశముంటుందని చెప్పారు. గొప్పగొప్ప డాక్టర్లు డాక్టర్ మధుసూదన్‌ని స్ఫూర్తిగా తీసుకుంటే ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ సభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ%ఔ%నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రుల్లో అవయవ మార్పిడి విభాగాలను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ సభ్యులు దానం నాగేందర్ మాట్లాడుతూ..డోనర్స్‌కు ప్రభుత్వ పరంగా సహకారాలు అందించాలని సూచించారు. ఎంఐఎం సభ్యులు మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ%ఔ%అవయవదాన బిల్లుకు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ సభ్యులు లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ..తమ కజిన్ బ్రెయిన్‌డెడ్ అయి చనిపోతే కుటుంబ సభ్యులు అవయవదానం చేశారని గుర్తుచేశారు. ప్రయివేటు ఆస్పత్రుల చికిత్స పొందుతూ మరణించిన వ్యక్తి అవయవ దానం చేస్తే అతని కుటుంబ సభ్యులకు ప్రభు త్వం సహకరించాలనీ, ప్రయివేటు ఆస్పత్రుల్లోని అప్పటి వరకు అయిన బిల్లులను క్లియర్ చేయాలని కోరారు.

అవయవదానానికి తాను సిద్ధం : కేటీఆర్

అవయవ దానానికి తాను సిద్ధమని బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ ప్రకటించారు. రెండు, రెండున్నర లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలం కాబట్టి ఆదర్శంగా ఉండాలనీ, నియోజకవర్గాల్లోనూ అవయవదానంపై చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. సభ్యులు ముందుకు వస్తే అసెంబ్లీలోనే సంతకాలు చేద్దామన్నారు. అవయవదానంపై మొదటి సంతకం తానే చేస్తానని ప్రకటించారు. అవయవదానం గొప్ప మానవీయ చర్యఅనీ, ఎంతో మందికి జీవితాన్నిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సభ్యులు ఆదినారాయణ మాట్లాడుతూ..తమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మిత్రసేన అంటే తనకు అమితమైన గౌరవమనీ, ఆయన డయాలసిస్‌తో బాధపడుతుంటే కిడ్నీ డొనేట్ చేయడానికి సిద్ధపడ్డానని తెలిపారు. తీరా ఆస్పత్రికెళ్లాక కుటుంబ సభ్యుడిని కాదనే కారణంతో డాక్టర్లు నిరాకరించారనీ, ఆ సమయంలో చాలా బాధ పడ్డాడని చెప్పారు. అవయవ దానంపై తాను సంతకం చేస్తానని ప్రకటించారు.

## నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

టైమ్స్ అఫ్ వార్త, నాగారం



ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకొని సాంస్కృతిక సారధిలో నిజమైన ఉద్యమ నిరుద్యోగ కళాకారులకి ఉద్యోగాలు ఇవ్వాలని నిరుద్యోగ కళాకారుల సంగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్ర అనుదీప్ మాదిగా కోరిన్నారు నిరుద్యోగ కలకారులకు ఉద్యోగాలు ఇవాలని శాసన సభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌కి చట్టసభల్లో మాట్లాడిన మెదక్ జిల్లా MLC సుదర్శన్‌కి వారు కృతజ్ఞతలు తెలిపినారు ప్రభుత్వం అధికారంలోకి వొచ్చిన రొండు నెలలోనే నిరుద్యోగ కళాకారులకి ఉద్యోగాలు ఇస్తాను అని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినారు అందుకు గాను స్థానిక సంస్థ ఎన్నికలు లోపు ఉద్యోగాలు ఇవ్వాలని కోరిన్నారు.

## మహిళలకు వ్యవసాయ యాంత్రికరణ దరఖాస్తుకు ఈ నెల 31ఆఖరు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వ్యవసాయంలో యాంత్రికరణ కొరకు వ్యవసాయ శాఖ ద్వారా ఈనెల31తారీకు లోపు దరఖాస్తులు స్వీకరించబడతాయని ఏఓసిద్ధిరామేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. యాంత్రికరణలో భాగంగా ఆసక్తి ఉన్న మహిళా రైతులుస్థానిక రైతు వేదికలలో అప్లికేషన్ ఫామ్ నింపి ఇవ్వాలని,40 శాతం సబ్సిడీపై కేవలం మహిళా రైతులకు మాత్రమే ఈ స్కీము వర్తింపబడు తుందన్నారు. మహిళా దరఖాస్తుదారులు ఒక ఎకరం భూమి కలిగి ఉండాలని,మహిళా రైతు యొక్క పట్టా పాస్బుక్, ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్,ఫోటోలు కలిపి మూడుసెట్లుగా ఈ నెల 31లోగా ఇవ్వాలన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య



కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సబితారాయ్‌కి భర్తతో గత కొంత కాలం నుంచి గొడవలు జరుగుతున్నాయి. రోజు ఇంట్లో గొడవలు జరుగుతుండడంతో విరక్తి చెందిన బాధితురాలు భర్త ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎడపల్లిలో సర్టిఫికెట్ల కోసం బారులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిరుద్యోగ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల యువత కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. దీని కొరకు యువతకు పలు ధృవపత్రాలు ఆన్లైన్ లో పొందుపరచాలి.దీనికై క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్స్ కోసం మీసేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు జనాలు ఏప్రిల్ 5చివరి తేదీ కాగా ఎంపికైన వారికీ వారు ఏర్పాటు చేసే వ్యాపారాన్ని బట్టి యూనిట్ కు రూ.50వేల నుండి రూ.4లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నారు. 50వేల రుణానికి పూర్తి సబ్సిడీ ఉంది.

## సర్వర్ల మొరాయింపు... ధృవపత్రాల జారీకి ఆటంకం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రాజీవ్ యువ వికాసం" పథకంకు ఆన్లైన్ దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతోంది.ప్రస్తుతం వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు రుణాల కోసం యువకుల నుండి దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నారూ.వీటికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.దీనికై ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలను ఆన్లైన్లోనే అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే గత నాలుగు రోజులుగా సర్వర్లు డౌన్ అయి మొరాయిస్తుండటంతో సమయానికి ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను జారీ కావడం లేదు.రుణాల ఆన్లైన్ కోసం వచ్చే నెల 5వరకు మాత్రమే గడువు ఉండగా సర్వర్ల మొరాయింపుతో సకాలంలో సర్టిఫికెట్లు అందవేమోనని లబ్ధిదారులు హైరానా పడుతున్నారు. సమయానికి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోగలమా, లేదా అనే ఆందోళన వారిలో కనిపిస్తోంది.ఆయా ధ్రువపత్రాలు అప్లోడ్ చేస్తే గానీ రుణాలు పొందెందుకు అవకాశాముందని లేనిపక్షంలో రుణాలకు అర్హతకు అవకాశం లేదని ఆందోళన చెందుతున్నారు..



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999